GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 9 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ఇందిరమ్మ ఇళ్లకు ఆటంకాలు



- ఇసుక కొరత, సిమెంటు ధరలతో ఇబ్బంది
- నామమాత్రంగా మారిన ప్రైస్ మానిటరింగ్ కమిటీలు
- ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలంటున్న లబ్ధిదారులు

ఇసుక కొరత ఓవైపు.. పెరిగిన ధరలు మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రభుత్వం మంజూరు చేసే మొత్తానికి, చేసే ఖర్చు రెట్టింపు కానుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిమెంట్, స్టీలు, ఇటుకలను తక్కువ ధరకు ఇప్పించేలా చర్యలు తీసుకుంటే ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెరుగుతుందని పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాలకు సంబంధించి రెండు దశల్లో ఇప్పటివరకు 39,995 ఇళ్లను మంజూ రు చేశారు. ఇందులో ఇప్పటివరకు కేవలం 24 ఇళ్లు మాత్రమే నిర్మాణాలు పూర్తయ్యాయి.

2లో

## ఏసీబీకి చిక్కిన మాదాపూర్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ సుధా..

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్?గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ. 8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్?లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రైడ్స్ చేసి టాక్స్ ఆఫీసర్? సుధాను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్?లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాఃపై కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు ఏసీబీ అధికారులు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.



## నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

- పేషంట్ల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఆరోగ్య వైద్య సేవలను పరిశీలించి డాక్టర్ భవాని అభినందించిన కలెక్టర్
- భూ భారతి దరఖాస్తులను ఆగస్టు 14 లోపు పరిష్కరించాలని తహసిల్దార్ ఆదేశించిన కలెక్టర్
- కేజీబీవీ తరగతి గదిలో విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి

2లో

## వైయస్సార్ స్ఫూర్తితో ముందుకు సాగిపోదాం

- రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని నమ్మిన ఏకాక వ్యక్తి వైయస్సార్
- ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా చెరగని ముద్ర వేసుకున్న ఏకైక నాయకుడు వైయస్ఆర్
- జయంతి వేడుకలో పాల్గొన తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్.

8లో

# 'ఇందిరమ్మ ఇళ్ల'కు ఆటంకాలు

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇం దిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇసుక, సిమెం టు, ఇటుకల ధరలు ఆకాశాన్నంటడంతో ప్రభుత్వ నిర్దేశిత వ్యయంలో ఇంటి నిర్మాణం పూర్తికావడం కష్టమేనన్న అనుమానాలున్నాయి. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక సేకరణ ప్రధాన సమస్యగా మారింది. మరోవైపు సిమెంట్, ఇనుము ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఇంటి నిర్మాణం లబ్ధిదారులకు భారంగా మారింది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు రూ.5లక్షలు చెల్లిస్తున్నప్పటికీ లబ్ధిదారులకు ఇంతకు రెట్టింపు స్థాయిలో ఖర్చు పెట్టాల్సి వస్తుందని చెబుతున్నారు. వీలైనంత వరకు ఇసుక, సిమెంట్ ధరలను అందుబాటులోకి తెస్తే ప్రభుత్వం ఆశించినరీతిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగి ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని, ఆ దిశగా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను కేటాయించినా లబ్ధిదారులకు ఇసుక అందుబాటు లో లేని పరిస్థితి కొనసాగుతోంది. ఇటీవల జిల్లా ఇన్‌చార్జి మంత్రి లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో ఇసుక కొరతపై ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రస్తావించడం ఇసుక కొరత తీవ్రత ను తెలియజేస్తోంది. మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్‌నారాయణపురం మండలంలో ఇసుక రీచ్‌లు లేనందున ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో లేదని, వారికి పొరుగున మండలాల్లో ఇసుకను కేటాయించాలని కోరారు. ఒక్క ఈ మండల మే కాకుండా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దాదా పు 20 మండలాల వరకు ఇసుక కొరత ఉం దని, ఈ మండలాల్లో స్థానికంగా ఉన్న చిన్న, చిన్న వాగులను ఇప్పటికే ఇసుక మాఫియా లూటీ చేయడంతో ఇసుక లేకుం డా పోయిందని, క్షేత్రస్థాయి పరిస్థితిని గుర్తించి అధికారులు ఈ మండలాల లబ్ధిదారులకు వేరే ప్రాంతాల్లో ఇసుకను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. అదే విధంగా ఇసుక రీచ్‌లు ఉన్న చోట సైతం నాణ్యమైన ఇసుకను ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇవ్వడం లేదని, దీంతో లారీకి రూ.30వేల వరకు చెల్లించి బ్లాక్‌లో ఇసుకను కొనాల్సి వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు. కలెక్టర్లు, మైనింగ్ అధికారులు ఈ విషయమై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వాస్తవికత ఆధారంగా సమీక్షించి ఇసుకను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ





**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పిస్తుండడం పట్ల నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవానిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. అంతేకాక రోగులకు వారి సహాయకులకు, బంధువులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తుండడం పట్ల కూడా ఆమె అభినందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బంది ఇలాగే మంచి వైద్య సేవలు అందించాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవాని తో ఆమె మాట్లాడి గత నెల ఎన్ని కాన్పులు చేశారని అడగగా ? రెండు కాన్పులు చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాక మంగళవారం డాక్టర్ భవాని రోగులకు ఆరోగ్య వైద్యం పై అవగాహన కల్పిస్తుండ గా, రోగులతో పాటు, వారి భర్త లు, బంధువులు కూడా ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం పట్ల డాక్టర్ భవాని ని కలెక్టర్ అభినందించారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయించి మొక్కలు నాటేందుకు డాక్టర్ చర్యలు తీసుకుంటుండడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇలాగే విధులు నిర్వహించాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కేజీబీవీనీ సందర్శించి కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం, తదితర సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. కాగా టాయిలెట్ సమస్యను, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిపై నివేదిక పంపించాలని ఎంపీడీవో రామకృష్ణ శర్మను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి ధరఖాస్తులన్నింటిని ఆగస్ట్ 14 లోగా పరిష్కరించాలని తహసిల్దార్ జి. దేవాసింగ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ఎం పి ఓ ఝాన్సీ, ఆర్ఐ విజయ, తదితరులు పాల్గొన్నారు








## కార్పొరేషన్ పరిధిలో తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించిన కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్‌లోని సాయిరాంనగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అవగాహన కల్పించారు. దోమల లార్వ దశను తొలగించి దోమల ఎదుగుదల దశను నియంత్రించేందుకు ఆయిల్ బాల్స్ వెదజల్లడం జరిగింది. 15వ డివిజన్‌లోని రఘురాంనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పనరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకటేష్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ పి.స్వాతి, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు- తల్లిదండ్రుల సమావేశం

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు దశరథ్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అభినందిస్తూ విద్యార్థుల విద్యా అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల ప్రగతికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పని చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నూతనంగా ఈ విద్యా సంవత్సరానికి పాఠశాలలో 247 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్ తీసుకోగా వారి కోసం విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యపై అవగాహన కల్పించే విధంగా, విద్యార్థులకులర్నింగ్ కార్నర్ చదువుపై ఏకాగ్రత అనే కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టారు. అనంతరం ముఖ్యఅతిథులు మాట్లాడుతూ విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, అవసరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల సమాలోచనల ద్వారా పాఠశాల అభివృద్ధికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, మాజీ వార్డు సభ్యులు సిద్ధప్ప, నాయకులు బీరప్ప, మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, శివగంగ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నాలుగు తరాలు పేద ప్రజలకు గుర్తుండి పోయే నాయకుడు: వైఎస్ ఆర్

**మాజీ సర్పంచ్ ఎర్నేని ఆధ్వర్యం ఘనంగా వైఎస్ ఆర్ జయంతి వేడుకలు**

**కోదాడ జులై 08 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: నాలుగు తరాలు పేద ప్రజల గుండెలలో గుర్తుండి పోయే నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మంగళ వారం మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణం లోని వైఎస్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తేజ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ,రెండు రూపాయల కు కిలో బియ్యం,108, ఆరోగ్య శ్రీ,ఫీజ్ రీ అంబరెస్ మెంట్, వృద్ధాప్య, వితంతు వికలాంగుల పింఛన్ లు, ఉచిత విద్యుత్ అమలు చేసి ప్రజల గుండె ల్లో సంక్షేమ పథకాల ఆరాధ్య దైవం గా నిలిచారని వైఎస్ సేవలను గుర్తు చేశారు. ప్రపంచం ఉన్నంత కాలం వైఎస్ పేరు శాశ్వతంగా ఉంటుందన్నారు. రైతుల పక్ష పాతి గా నిలిచి వ్యవసాయం పండుగ లా మార్చిన రైతు బంధవుడన్నారు. ప్రతి ఒక్కరు నేటి యువత వైఎస్ ఆశయాలను సాధించాలని పిలుపు నిచ్చారు. ఈక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, చామర్తి



బ్రహ్మం నెమ్మది ప్రకాష్, దేవ మణి మైలారి శెట్టి భాస్కర్, చందు నాగేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్,గంధం పాండు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యుల దావాఖానలు తనిఖీ

**ప్రథమ చికిత్స కేంద్రాలంటూ బోర్డులు పెట్టాలి**

**పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జిల్లాలోని ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేసిన ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి, భూపాల్ పల్లి జిల్లా కేంద్రం నందు మూడు ఆర్ఎంపి పిఎంపి చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. వీరు విధిగా ప్రథమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు. వీరు రోగ నిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజక్షన్లు చేయుట,ఎటువంటి వైద్య మందుల చిట్టిని వాడకూడదు, సెలైన్ బాటిల్స్ ఎక్కించడము చేయకూడదు, రక్త పరీక్షలు,మూత్ర పరీక్షలు, చేయరాదు అధిక మోతాదు మందులు వాడడం రక్త పరీక్షలు చేయడం అబార్షన్లు చేయడం కాన్పులు నిర్వహించడం అంటే చేయరాదు హెచ్చరించినారు, కేవలము ప్రథమ చికిత్స



మాత్రమే అందించి అర్హతగల ఆసుపత్రులకు పంపించవలెనని సూచించినారు, గతంలో కూడా వీరికి నోటీసులు ఇవ్వనైనది, నిబంధనలను

## రవీంద్రభారతిలో ఘనంగా రెడ్డి జాగృతి ఆత్మీయ సమ్మేళన మహోత్సవం



**కూకట్ పల్లి, జులై 08 (క్రైమ్ మిర్రర్) :** రవీంద్రభారతిలో రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవ రవీంద్రభారతి లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నుండి పెద్ద సంఖ్యలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బట్టెంగారి మాధవ రెడ్డి పిలుపు మేరకు వివిధ రంగాల్లో గుర్తించబడిన రెడ్డి సహోదరులకు సన్మానం ఏర్పాటు చేశారు. ఇందులో రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు రెడ్డి జాగృతి, సంక్షేమ సంఘం నాయకులు కేశిరెడ్డి హనుమంతు రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, కేసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ధోంతిరి భాస్కర్ రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, చిదురుప్ప కృష్ణారెడ్డి, పెద్దిబావి వీరారెడ్డి, తనుజ రెడ్డి వడాల, మల్లారెడ్డి విప్ప విష్ణువర్ధన్ రెడ్డి, దొంతిరి సోమిరెడ్డి, వంగేటి మోహన్ రెడ్డి, దుబాల వేణుగోపాల్ రెడ్డి, నల్ల అనంతరెడ్డి, మర్రెడ్డి సతీష్ రెడ్డి తదితరులకు ఈ కార్యక్రమంలో సన్మానించి షీల్డ్ లను జ్ఞాపికగా అందించారు.

## ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూలై 08 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ప్రగతి నగర్ లో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్టింగ్ చేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి

**లక్ష్మీనారాయణ రెడ్డి.**

**కోదాడ జులై 08 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ :జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం వైయస్సార్ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్డు లో విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, శ్రీధర్,గంధం యాదగిరి, కట్టే బోయిన శ్రీను, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, కుడుముల లక్ష్మీనారాయణ, గుండెల సూర్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, డేగ శ్రీధర్, బాగ్దాద్, భాజాన్, అలీ భాయ్, ఖాజా గౌడ్, సైదిబాబు, ఖలీల్, మునీర్, నాగేందర్ రెడ్డి, దావల్,ముస్తఫా, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి

**పిట్లం క్రైమ్ మిర్రర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు జననేత మాట తప్పని,మడమ తిప్పని నాయకుడు స్వర్గీయ శ్రీ డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమన్ని మంగళవారం పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వైయస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగ హనుమాన్లు,జుక్కల్ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు బొడ్ల రాజు,రైతు నాయకులు ఏనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి,బీసీ నాయకులు లోక సంతోష్,మైనార్టీ నాయకులు సలీం,షకీల్,సాజిత్,నజీర్,ఇమ్రాన్,మునీర్ తదితరులు పాల్గొన్నారు.





# వివేక్‌నగర్ శ్మశానవాటికను పరిశీలించిన బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు

**కూకట్ పల్లి, జూలై 08 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ ప్రతిరోగుల వివేక్ నగర్లో ఉన్న స్మశానవాటికను మంగళవారం బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా అక్కడి వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించి, శ్మశానవాటికలో గల సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. స్థానికులు ఈ సందర్శనపై సంతోషం వ్యక్తం చేస్తూ, కార్పొరేటర్ స్పందనతో సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవు

**బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రౌడీ షీటర్లకి ఏసీపీ కౌన్సెలింగ్**

**బాలానగర్, జులై 08 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి, సీఐ నర్సింహ రాజు తోకలసి కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న బోనాలు వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 8 మంది రౌడీషీటర్లకు సస్పెక్ట్ షీటర్లకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఏసిపి నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే బోనాలు పండుగ వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై షీట్ ఎత్తివేసే అవకాశం ఉందని ఆఫర్ ఇచ్చారు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు ఏసీపీ హితవు పలికారు. ఎస్ఐలు సరళ, వినోద్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

**ప్రతీ పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి వైయస్ఆర్**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, జులై 08 (క్రైమ్ మిర్రర్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిధులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ లు కట్ చేసి, వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన, అనంతరం రక్తదాన శిబిరంలో, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎన్నికల్లో ఓటమి ఎరుగని మహానేత అని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన రైతు జన బాంధవుడు అని, ఆయన హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. 2003 లో రాష్ట్ర వ్యాప్తంగా మండుటెండలో దాదాపు 1450 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, పాద యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, నిరుపేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు,పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంటు, రైతులకు రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని దక్కించుకున్నారని అన్నారు. ఆయన పేదల సంక్షేమమే లక్ష్యంగా తన ఆఖరి శ్వాస వరకు పరితపించిన జన హృదయ నేత అని, తను భౌతికంగా లేకపోయిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పోరేటర్ దండుగుల యాదగిరి, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు,







జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, గూడెపు నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, రేష్మా, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, అరవింద్ రెడ్డి, మాట్టే ప్రసన్న, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రజిత, భారతమ్మ, గుండా జ్యోతి, ఏఎంసీ డైరెక్టర్లు ఫణికుమార్, జమీల్, అరుణ్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, కరుణాకర్ నాయుడు, కొప్పిశెట్టి దినేష్, మధు మోహన్, అనిల్ యాదవ్, సుంకన్న, విట్టల్ రెడ్డి, భరత్, పొడుగు అప్పారావు, మహేందర్, పల్లపు వేణు, కొండల్ రెడ్డి, జహంగిర్, జిట్టా సునీల్ యాదవ్, మేకల మైకేల్, అక్బర్, శేఖర్ గజానంద్, కలికోట మహేష్, బాల్ రాజ్, శంకర్, జల్లా శివ, నజీర్, జిబిన్, బాలయ్య, వైయస్ఆర్ అభిమాన సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెడివిజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

**ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**కుత్బుల్లాపూర్, జులై 08 (క్రైమ్ మిర్రర్) :** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి అన్నారు. కూకట్ పల్లి మెడివిజన్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీలో ఉచిత కంటి శిబిరాన్ని డాక్టర్ రీనా తోకలసి సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి ప్రారంభించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో కళ్ళ యొక్క క్లినికల్ పరీక్ష, కంటి రక్షణకు సలహా, కంటి వ్యాధుల నివారణ, కంటి చూపు తనిఖీ వంటి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 200 మంది కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రీనా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని అన్నారు. అనంతరం కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ



ఎస్కే వలి మాట్లాడుతూ నిరుపేదలు నివసించే ప్రాంతాలలో ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్ననీ, తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని వారు తెలిపారు.



## వైయెస్ఆర్ సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

**కూకట్ పల్లి, జులై 08 (క్రైమ్ మిర్రర్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని స్థానిక నేత తెట్టబావి ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు వారు ముఖ్య అతిదులుగా హాజరై రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసిన వారు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను వివరిస్తూ ఆయన మార్గంలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ భగవంతు రెడ్డి, సెంట్ ఆందోని ప్రిన్సిపల్ జీవన్ , నాయకులు నర్సింలు ముదిరాజ్, వనం ఆంజనేయులు, ఏం.కనక రెడ్డి, ప్రభాకర్ , జగదీష్ , శరత్ రెడ్డి, ఎల్లారెడ్డి,శంకర్ రెడ్డి,డి తిరుపతిరెడ్డి, కనకయ్య, చారి, సాల్మాన్, గజేంద్ర రెడ్డి, మైపాల్ రెడ్డి ,ఎండి మౌలానా, సులోచన, ప్రభావతి, మేరీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బేగ్లూర్ పాఠశాలను సందర్శించిన డీఈవో

- సకల సౌకర్యాలతో సర్కారు విద్య
- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జిల్లాస్థాయిలో అత్యధిక విద్యార్థుల నమోదు అయినటువంటి బేగ్లూరు పాఠశాలను తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము సందర్భంగా జిల్లా విద్యాధికారి రాజేందర్ గారు సందర్శించడం జరిగినది ఈ సమావేశంలో డీఈవో గారు మాట్లాడుతూ బేగ్లూరు ను దత్తత గ్రామంగా తీసుకొని పాఠశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పటం జరిగింది జిల్లా స్థాయిలో ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించడం జరిగినది. ఈ సమావేశంలో డివో రాజేందర్ గారు సీఎంఓ రమేష్ గారు కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం రెడ్డి గారు సిఆర్పి రాజయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి ఇతర ఉపాధ్యాయులు సాయి, శ్రీకాంత్, పూర్ణచందర్, త్రివేణి, ప్రవీణ్, లక్ష్మి మరియు గ్రామస్తులు యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవ్వడం జరిగినది.



## బడుగు, బలహీన వర్గాలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి

- ప్రజల చిరస్మరణీయంగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 08 (క్రైమ్ మిర్రర్) :** ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కేపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలాజీ నగర్ డివిజన్, బాలానగర్ డివిజన్, అల్లాపూర్ డివిజన్ బాలాజీ నగర్ హాలో కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో, బాలానగర్ లో నాగిరెడ్డి ఆధ్వర్యంలో,



అల్లాపూర్ మస్తాన్ రెడ్డి రంగారావు ఆధ్వర్యంలో ప్రాంతాల్లోనూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి రమేష్ నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి

- కష్టపడి పనిచేసే వారికే ప్రథమ ప్రాధాన్యత : కప్పాటి పాండురంగారెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తుక్కుగూడ మున్సిపాలిటీ సంస్థాగత ఎన్నికల సమన్వయ కర్త, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ క్రియాశీలక సభ్యులు, ముఖ్యనాయకులు, క్లస్టర్ కన్వీనర్, కో కన్వీనర్, సభ్యులతో కలసి కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కెవిఎల్ఆర్ అదేశాల మేరకు మహిళలకు, యువతకు కమిటీలలో ప్రాధాన్యత ఇస్తూ మునిసిపాలిటీలోని వార్డు కమిటీలు అనుబంధ విభాగాల కమిటీలు, ఇందిరమ్మ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పార్టీ కోసం శ్రమించిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందనే భరోసా వారికి ఇవ్వాలని, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కొత్త, పాత నాయకుల సమన్వయంతో పనిచేయాలన్నారు. అదే విదంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంశం, జరిగిన దోపిడీ, చేసిన అవినీతిని ఎండగడతూ ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను త్రిప్పికొడుతూ మీడియా, సోషల్ మిడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న గడప, గడపకు ప్రజా సంక్షేమ పథకాలు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్



పంపిణీ, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ ద్వారా ఇస్తున్న సన్న బియ్యం, మహిళలా సంఘాలకు ఇస్తున్న తోడ్పాటు తదితర పథకాలను అమలు చేస్తున్నది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయ డంతో పాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్న విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించి చేపాలని అన్నారు. తుక్కుగూడ పార్టీ మఖ్యనాయకుల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమములో మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జానకిరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివగల్ల,యాదయ్య, బోద పాండురంగా రెడ్డి కోటగళ్ళ రాజ్ కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమంతా, బాస్కర్ రెడ్డి, ఎలగొండి పద్మ, మాజీ కౌన్సిలర్ కొండల్ యాదవ్, నాగిల్ల శేఖర్, శేకర్ రెడ్డి, శ్రీదర్ గౌడ్, మజర్ బాయి, అబ్దుల్ రహూఫ్, రవి కుమార్, ఫైజల్ ఖాద్రీ, కప్పల రాజ్, అస్మా, అనీస్, నసీమ్, షెహనాజ్, సారా, బాదర్ ఉన్నీస, షకీర, హసీయ, ఫరీదా, కతీజ, అమ్జద్, నవీన్ గౌడ్, నియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాధితుడికి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మర్రి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజిగిరి డివిజన్ నేరేడుమెట్ ప్రాంతం కేశవ్ నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ ఖలీల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే బాధితుడి వైద్యం కోసం రెండు లక్షల యభై వేల రూపాయలు విలువైన ఎల్ఓసి మంజూరు చేయించారు. మంగళవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తో కలిసి బోయిన్ పల్లి క్యాంప్ ఆఫీసులో బాధితుడికి ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీ.ఎం సంక్షేమ సహాయనిది పేదలు అనారోగ్యానికి గురైన సమయంలో వారికి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి,హన్మంత్ రావు,జేపీసీ వెంకన్న, జనార్ధన్,నవీన్,మధు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గుండెల్లో నిలిచిన నేత వైయస్సార్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ పరిధిలోని అల్మాస్గూడ వైఎస్ఆర్ పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. 108, ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో పథకాల రూపకల్పన చేసి పేద ప్రజలకు సేవ చేసిన ఘనత ఆ మహనీయుడు డా. వైఎస్ఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంపత్తి పరిరక్షణకు బిజెపి ఎల్లవేళలా పోరాడుతుంది

**అవినీతికి నిలయంగా మారిన బడంగ్పేట్ కార్పొరేషన్ : చెరుకుపల్లి వెంకటరెడ్డి**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కుల స్థలాలు, పబ్లిక్ ప్రాపర్టీలు క్రమంగా భూ మాఫియా చేతుల్లోకి వెళ్తున్నాయని, ప్రజల కోసం కేటాయించిన ఈ స్థలాలు కబ్జా అవుతున్నా, అధికార యంత్రాంగం చేతులెత్తేసినట్టుగా వ్యవహరించడంపై బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరఫున కలెక్టర్ కార్యాలయం, సీడీఎంఏ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయానికి అనేకసార్లు ఫిర్యాదులు చేసిన అధికారుల స్పందన శూన్యమని, ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ కమీషన్ల కోసం అక్రమాలను ప్రోత్సహిస్తూ, కబ్జాదారుల పక్షాన వ్యవహరిస్తుండటం తీవ్రంగా ఖండించదగిన విషయమని, ఇప్పటివరకు ఒక్క విచారణ కూడా ప్రారంభించకుండా, వారి చర్యలతో కబ్జాలను పెంపొందించే పరిస్థితి నెలకొందని, అధికారుల నిర్వాకాన్ని తీవ్రంగా ఖండించిన బీజేపీ నాయకులు, భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలను సహించబోమని, ప్రజల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, కమిషన్లు తీసుకుని కబ్జాదారులకు అండగా నిలుస్తున్న అధికారుల్ని కూడా బీజేపీ తరఫున ప్రశ్నించక తప్పదని, ప్రజాసంపత్తి పరిరక్షణకు ఇది ఒక శంఖానాదమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగుడం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్, నవార శ్రీనివాస్ రెడ్డి, జక్కిడి మధుసూదన్ రెడ్డి, మంగపతి నాయక్, కొంతం ప్రకాష్ రెడ్డి, తీగల సురేందర్ రెడ్డి, లాల సందీప్, కుంటి భాస్కర్, బంగారు రాజ్ కుమార్, హేమంత్ రెడ్డి, అగ్రిసెట్టి సైదులు, బిట్టు శశి రెడ్డి, కొంత మురళీధర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, లక్ష్మీనారాయణ, నగేష్, రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోహింగ్యాలపై చర్యలకై కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసిన శ్రీరాములు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై గత కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లోని వారి కార్యాలయంలో కలిసి రోహింగ్యాలు అక్రమంగా పొందుతున్నటువంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లు, సిమ్ కార్డుల వివరాలను సాక్షాధారాలతో బండి సంజయ్ కి అందించి వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనిపై బండి సంజయ్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అందెల శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# కేసీఆర్ ను కలిసిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 08:** మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్సపొంది శనివారం డిశ్చార్జి కావడం జరిగింది. ఈ సందర్భంగా బంజారా హిల్స్ లోని ఆయన నివాసంలో మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి కలిసి వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుని కేసీఆర్ కు పుష్పగుచ్చం అందజేశారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడ్డ వైయస్సార్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ గ్రామంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి నేతృత్వంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిఖార్సైన నేతల్లో అగ్రగణ్యులని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొనిరావడానికి మండు వేసవిని కూడా లెక్క చేయకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి పార్టీకి అధికారాన్ని కట్ట బెట్టిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డారని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వైఎస్ఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి

**రామడుగు, జూలై 08(క్రైమ్ మిర్రర్):** దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేదలకు ఉచితంగా వైద్యం అందలని ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చరిత్ర సృష్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషితో కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ నాయకులు గుర్రం రమేష్,కడారి శంకర్, తోడేటి డేవిడ్, మావురపు రాములు, గుంటి స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్ల స్వామి,గ్రామ శాఖ




అధ్యక్షులు పెరుకా శ్రీనివాస్,ఎమండ్ల రాజమల్లు,హన్మంతు రెడ్డి,పాలూరి ప్రసాద్,జహంగీర్,కోలపూరి శ్రీకాంత్,పెద్ది శ్రీనివాస్,చిల్ల శంకర్, కల్లేపెల్లి ప్రేంకుమార్, బండారి రాజేష్, సామిడి శ్రీనివాస్,దొంత శ్రీధర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**వాజేడు, జులై 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు కుర్సం నాగలక్ష్మి అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళ సంఘాలను, ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఏపీఎం లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ మహిళల లక్ష్యాలు, సంఘాలను బలోపేతం చేయడం, ఆర్థిక చేకూర్పు, వ్యవసాయ ఆధారిత జీవనోపాదులు, వ్యవసాయేతర జీవనోపాదులు, మానవ అభివృద్ధి, సామాజిక అంశాలు, విజయం సాధించిన మహిళల గుర్తింపు, మహిళలు చేసే ఉత్తమ కార్యక్రమాల గుర్తింపు వంటి అంశాలు ఈ మహిళా శక్తి కార్యక్రమంలో ఉన్నాయని అన్నారు. అదేవిధంగా గత సంవత్సరంలో సాధించిన ప్రగతిలో బ్యాంక్ లింకేజీ రుణాలు 150 సంఘాలకు గాను 868.77 లక్షల రుణాలను మంజూరు చేయించగలిగామని, వడ్డీ లేని రుణాలు వడ్డీ రాయితీ 335 సంఘాలకు గాను 38.39 లక్షలు మంజూరు చేయించుకోవడం జరిగిందని, న్యూ ఎంటర్ప్రైజెస్ యూనిట్లను 251 మందికి గాను 251 లక్షల రూపాయలు, చిరు వ్యాపారులకు, వ్యవసాయేతర అభివృద్ధికి గాను 177 మందికి 177 లక్షలు ఇప్పించి కొత్తగా 74 మందికి గాను 74 లక్షల రుణాలు మంజూరి చేసుకోవడం జరిగిందని, మండలంలో 96 మంది వికలాంగులతో 15 సంఘాలు ఏర్పాటు చేశామని, మండలంలో 541 సంఘాలు ఉండగా కొత్తగా 15 సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మండల సమైక్య ద్వారా 36 లక్షలతో బస్సు కొనుగోలు చేసి



విజయవంతంగా నడిపించుకొంటూ నెలకు 69,648 వేల రూపాయల ఆదాయం పొందుతున్నామని, 159 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకి 1 కోటి 13 లక్షల ప్రపోజల్ తయారుచేసి ఇప్పటివరకు 99 మందికి 58 లక్షల 70 వేల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో చేపట్టే 50 లక్షల రూపాయలతో చిల్లీ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు, 540 మంది మహిళలతో 54 కొత్త సంఘాలు ఏర్పాటు చేసి రుణాలను ఇప్పించి చిన్న ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటు చేయడం, సంఘాలలో ఉన్న ప్రతి మహిళ ఇన్సూరెన్స్ లో చేరే విధంగా చేయుటకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అనంతరం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎంటర్ప్రైజెస్ ను ప్రోత్సహించేందుకు రుణాలు ఇవ్వడానికి సహకరిస్తామని, వంద శాతం రిపేమెంట్ చేస్తూ సంఘాలు అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల ప్రతినిధులు, సెర్ప్ సిబ్బంది ఎన్.మల్లాచారి, కే.శంకరమ్మ, పి సత్యనారాయణ, అకౌంటెంట్ కే.గంగా భవాని, వివోఏలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : చాపల శ్రీను

**ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాయడానికి ప్రయత్నం చేస్తూ 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా చేయాలని చూస్తుందనీ, అట్టి లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా పోతాయి అందుకని కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్ లను అమలు చేయకుండా వెనక్కి తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు




ఇచ్చిన హామీలను అమలు చేయాలని జూలై 9 జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పిలుపునిచ్చారు..కార్మికులు కర్షకులు రైతులు రైతు కూలీలు అత్యధికంగా పాల్గొని దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు..



# స్నేహితుని కుటుంబానికి అండగా

**1997-98 ఎస్ ఎస్ సి బ్యాచ్**

**సంస్థాన్ నారాయణపూరం, జూలై 08(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం మండల చిమిర్యాల గ్రామానికి చెందిన ఆరుట్ల వెంకటేష్ యాదవ్ అకాల మరణానికి చింతిస్తూ వారి చిన్ననాటి మిత్రులు,1997-98 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు 70000 రూపాయలు ఆర్థిక సాయంగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో1997-98 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రబృందం పాల్గొన్నారు.

# గుండాల వెంకట్ యాదవ్ జన్మదిన వేడుకలు

**ఆర్ కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**వెంకట్ యాదవ్ జన్మదిన వేడుకలు...**

**దేవరకొండ టౌన్ జులై 08 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు మరియు ఆర్ కే సేవా ఫౌండేషన్ సభ్యులు అయినా గుండాల వెంకట్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్ కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వారికీ సన్మానం చేసి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ శు భాకాంక్షలు తెలిపి వారు పార్టీ కి మరియు ఫౌండేషన్ కు చేస్తున్న సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని సన్మానం చేసిన ఆర్ కే ఫౌండేషన్ అధ్యక్షులు రామకృష్ణ కు జె కే ఏ కరాటే కోచ్ మరియు ఫౌండేషన్ ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ చిత్తనూరు శ్రీను, ఎండీ అన్వార్,మాకబుల్, కబడ్డీ కోచ్ చరణ్, కొండ ప్రేమ్ కుమార్, టీ ప్రతాప్, సురేష్, డాన్స్ మాస్టర్ జగన్,కరాటే విద్యార్థులు,కబడ్డీ ప్లేయర్స్, డాన్సర్స్ మరియు తనకు మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన కొంపల్లి జగదీష్ నేత



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్)** హైదరాబాద్‌లోని నందిని నగర్‌లో ఉన్న మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) వారి నివాసంలో మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్‌కు చెందిన పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి జగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి స్థానిక నాయకుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. స్థాయిలో కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తే, పార్టీ విజయం సునిశ్చితమని పేర్కొన్నారు. నాయకులు తమ వాడలో ప్రజల సమస్యలను తెలుసుకొని పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచేలా పని చేయాలన్నారు. ఈ భేటీలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక సమస్యల పరిష్కార మార్గాలు, కార్యకర్తల చురుకుదనం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు అయన తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి జగదీష్ మాజీ మంత్రి కేటీఆర్ తో భేటీ అనంతరం మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి తాము కృషి చేస్తామని తెలిపారు. తమ ప్రాంతంలోని ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచేలా పని చేస్తామని వారు పేర్కొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక సమస్యల పరిష్కార మార్గాలు, కార్యకర్తల చురుకుదనం వంటి అంశాలపై కేటీఆర్ తో చర్చించినట్లు అయన తెలియజేశారు.

# మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

- సీ ఓ లక్ష్మణ్



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):**ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా, జాగృతి మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని మార్కండేయ నగర్ మహిళా భవనంలో మంగళవారం ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించింది. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కాలనీ పెద్దలు ఏర్వ సత్యనారాయణ నేత, పగిడిమర్రి సూర్యనారాయణ నేత, వీడెం రమేష్ నేత, కోట శ్యామ్ కుమార్ నేత, మామిడిశెట్టి శ్రీనివాస్ నేత, ఏర్వ కుమారస్వామి నేత, హాజరయ్యారు. సి ఓ లక్ష్మణ్ మాట్లాడుతూ... 18 ఏళ్లు పైబడిన మహిళలతో కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అలాగే సంఘంలోని సభ్యురాళ్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల ప్రమాద బీమా, రుణ బీమా వంటి ప్రయోజనాలను అందిస్తుందని ఆయన వివరించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ మాట్లాడుతూ...ఇలాంటి మహిళా శక్తి కార్యక్రమాలు ప్రతి కాలనీలో జరగాలని, మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ ప్రయత్నాలకు తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాగృతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి, కార్యదర్శి సంగి శెట్టి యాదమ్మ, కోశాధికారి మంగ, సహాయ కార్యదర్శి సౌందర్య, ఆర్పీ స్వర్ణలతతో పాటు ఇంద్ర, మాధవి, అనిత, మౌనిక, అపర్ణ, వెంకటమ్మ, మమత, రమణ, అరుణ వంటి పలు మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సంస్థాన్ లో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు

- గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 08(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతు బాంధవుడు పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉచిత కరెంటు ఆరోగ్యశ్రీ ఫీజు రీయంబర్స్మెంట్ అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు చేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్ల పంపిణీ చేశారు. వైయస్సార్ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి శాలువులతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగూరి సత్తయ్య యాదవ్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏర్పుల సుదర్శన్, సీనియర్ నాయకులు ఎండి రహీం షరీఫ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరెంటోత్ రమేష్ నాయక్, వీరమల్ల స్వామి గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, జక్కర్తి రాజు , యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు , గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు చిలువేరు అంజయ్య పాల,మాజీ వార్డ్ మెంబర్ బొమ్మరబోయిన రవికుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి కురుమిద్ద గోపాలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,సిలివేరు శంకర్, రేవనపల్లి గోపాల్,ఎర్రోళ్ల ముత్తయ్య,పాశం ధర్మయ్య, ఏపూరి గోపాలు, బలుగూరి శివ,ఎండి వజీత్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ స్ఫూర్తితో ముందుకు సాగిపోదాం

- రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని నమ్మిన ఏకాక వ్యక్తి వైయస్సార్
- ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా చెరగని ముద్ర వేసుకున్న ఏకైక నాయకుడు వైయస్ఆర్
- జయంతి వేడుకలో పాల్గొన తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్.



**కుత్బుల్లాపూర్, జులై 08 (క్రైమ్ మిర్రర్) :** మహానేత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కులమతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా మెచ్చిన మహా నాయకుడు, పేద ప్రజల గుండెల్లో ఆయన ప్రవేశపెట్టిన పథకాలు పావలా వడ్డీ, రైతు రుణ మాఫీ, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ లాంటివి చిరస్థాయిగా నిలిచిపోయాయి. కాంగ్రెస్ పార్టీని ఏకధాటిగా నడిపించిన మహా నాయకుడు అయన అని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి మరో వైఎస్ అవుతారని తెలియజేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి అనే నేను అంటూ లక్షలాది మంది ప్రజల సాక్షిగా ఉచిత విద్యుత్ ఫైల్‌పై చేసిన తొలి సంతకం నేటికీ ప్రతి రైతు ఇంటా వెలుగు రేఖలు పంచుతూనే ఉందయ్యా పేదోళ్ల శరీరానికి జబ్బు చేస్తే ఆరోగ్యశ్రీ అంటూ పెద్ద వైద్యం చేయించిన మనసున్న వైద్యుడా మీరు నిలిపిన ప్రతి ప్రాణం మీ కోసం ఎదురు చూస్తోందయ్యా కదలి పాలవుతున్న నదీ జలాలను జలయజ్ఞంతో కట్టేసి బీడు భూముల్లో రతనాల పంటలు పండించిన రైతు బిడ్డా కర్షకలోకం మీ కోసం కన్నీళ్లు కారుస్తోందయ్యా ప్రతి ఇంటి బిడ్డకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో అక్షర జ్ఞానం పెంచిన మార్గదర్శకుడా మీ కోసం విద్యార్థి లోకం రెండు చేతులు జోడిస్తోందయ్యా. రైతు మెడపై వేలాడుతున్న అప్పుల ఉరికొయ్యను రుణాల రద్దుతో తెగనరికిన పేదల పక్షపాతీ మీ ఔదార్యానికి ప్రతి ఇల్లూ రుణపడి ఉంటానంటోందయ్యా. విధి మిమ్మల్ని దూరం చేసినా వైఎస్ అనే నేను అంటూ ప్రతి గడపలో మీరు చేసిన అభివృద్ధి సంతకం ఐదు కోట్ల ప్రజానీకం గుండెల్లో పదిలంగా ఉంది రాజన్నా అని అన్నారు.

# బిజెపి నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన ఉబ్బు బిక్షపతి

**చౌటుప్పల్, జులై 8(క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ఎన్ రామచందర్ రావును చౌటుప్పల పురపాలక కేంద్రానికి బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉబ్బు బిక్షపతి పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి క్రమశిక్షణ కమిటీ మెంబర్ బోసిపల్లి ప్రతాప్, సీనియర్ నాయకులు మిరియం బాబురావు, మహిళా నాయకురాలు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

